www.vastavam.in


# వాస్తవం.ఇన్

డిజిటల్ పత్రిక

ఎడిటర్: దండుగుల శ్రీనివాస్

News you can trust

| శనివారం | 14-06-2025 |



కొత్తగా సీఎం సీపీఆర్వోగా నియమితులైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన గుర్రం మల్సూర్.



# దయ్యం దయ్యమే..!
# ఖండన ఖండనే...!!

## అంతుచిక్కని కవిత అంతరంగం..

### తండ్రి, అన్న.... ఇద్దరినీ ఇరుకున పెట్టే వ్యూహం..

### మొన్న తండ్రి కోసం ధర్నా.. ఇవాళ అన్నకు ఏసీబీ నోటీసులపై ఖండన ప్రకటన..

కోట శ్రీనివాసరావు డైలాగ్ ఉంది ఏదో సినిమాలో. ఖండిస్తున్నామంటే ఖండిస్తున్నం..అంతే భయ్. అట్లనే ఉంది కవిత ఖండన ప్రకటన. ఇల్లు విడిచి బయటకు వెళ్లలేదు. తండ్రిని ఎదురించి ఇప్పట్లో పార్టీ పెట్టలేదు. కానీ తండ్రి పట్టించుకోక పోవడం, అన్న అంతా నాకే... అంతా నేనే అనడం భరించలేదు... అందుకే ఇంతకు మించి ఏమీ చేయడం రావడం లేదామెకు. ఆమె పార్టీలోనూ ఉంటూ వేరు కుంపటి నడుపుతున్నది. ఇంట్లోనే ఉంటు ఇంటి వాళ్లనే రచ్చకీడుస్తున్నది. కానీ అది తెలవకుండా. అందరికీ అర్థం కాకుండా. అసలు ఆమె అంతరంగం ఏమిటో చాలా మందికి అర్థం కావడం లేదు. కానీ అర్థమయ్యేవాళ్లకు అర్థమైపోతున్నది.

(దండుగుల శ్రీనివాస్)

తండ్రికి లేఖ రాసింది. మీరు దేవుడే కానీ చుట్టూ దయ్యాలున్నాయన్నది. బీజేపీలో విలీనం వద్దే వద్దు.. నేను అడ్డుకుంటానన్నది. తండ్రి మాట జవదాటని బిడ్డనే ఐతే .. ఇలా లోపల రహస్యంగా అంతర్గతంగా జరిగే ముచ్చట్లను బయట పెడుతదా..? అసలు లేఖ ఎవరు లీకు చేశారని దబాయించిన ఆమె.. లేఖలో బీజేపీలో పార్టీ విలీనం విషయమే లేదు కదా.. మరెదెందుకు నీ నోటి ద్వారా బయటపెట్టావు..? దీని వెనుక ఉద్దేశ్యమేమిటీ..? అంటే తండ్రి చేస్తున్న తప్పులను ప్రశ్నించినట్టే కదా....? ఎందుకావసరం వచ్చింది..? ఎందుకంత ధైర్యం చేసింది..? తనను పట్టించుకోకపోవడం.. అన్నను అందలమెక్కించడం.. పార్టీ ఫండ్ వందల కోట్లకు అన్నకు చెక్ పవర్ ఇవ్వడం, పార్టీకి ప్రెసిడెంట్ చేస్తాననడం... రాబోవు రోజుల్లో కాబోయే ముఖ్యమంత్రీ అతగాడేనని డిసైడ్ చేసేయడం.. ఇలాఇవన్నీ కారణాలే ఆమె కడుపుమంటకు. కానీ బయటకు రాలేదు. తండ్రిని కాదని రాజకీయాలు చేయలేదు. అన్నను నేరుగా ఎదురించలేదు. అందుకే ఉద్యమకారులు అన్యాయమైపోయారు.. బీసీలకు దిక్కులేదు. మహిళలను పట్టించుకోలేదనే కారణాలు ఆమెకు ఇప్పుడు అస్త్రశస్త్రాలయ్యాయి. పార్టీ గెలిచి కేసీఆర్ సీఎం అయితే పరిస్థితి ఇంత దారుణంగా ఉండేది కాదేమో కవితది. ఇలాంటి స్టెప్స్ తీసుకునేదీ కాదేమో...! కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆమె ఇలా తన ఉనికి కోసం కొట్లాడక తప్పని పరిస్థితి ఇంటా బయటా. అందుకే మొన్న కాళేశ్వరం పై కేసీఆర్‌కు నోటీసులపై ధర్నా చేసింది. తండ్రి ఫోటోలు.. జాగృతి కండువాలు. గులాబీ కండువాలకు ఆమె గుడ్ బై చెప్పేసింది. ఇప్పుడు అన్నకు ఏసీబీ నోటీసులపైనా అట్లనే స్పందిస్తున్నది. అన్యాయం అంటున్నది. కక్ష సాధింపేనని ఖండించేసింది. అదేందీ..? కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాల్లో ఇది ప్రధాన.. మెయిన్.. ఇంపార్టెంట్ దయ్యం కదా.. ! మరి ఆయనకేం అయితే నీకెందుకు..? దయ్యం దయ్యమే.. ఖండన ఖండనే.... ! ప్రతిపక్ష పార్టీగా ఉంటే... వేరే పార్టీగా ఉంటే అధికార పార్టీ చర్యలను ఖండించకపోయేదా..? శత్రువుకు శత్రువు మిత్రుడే కదా ... ఆ కోణంలో ఖండించి ఉంటుంది. లేదా పార్టీలోనే ఉన్నా.. ఇంకా బయటకు పోలేదు... దూరం పెట్టాలనుకుంటే కుదరదు. నా లెక్క నాకు తేలాల్సిందే... అప్పటి వరకు నేనే మీకు దయ్యమై నీడలా వెంటాడుతా అనే వార్నింగూ కావొచ్చు...! ఏంటీ అంత అర్థముందా ఆ ఖండనలో. అవ్..లేదా మరి. ..!



# మరో మంత్రివర్గ విస్తరణ లేదు..!

## కీలక శాఖలు సీఎం చేతుల్లోనే..!!

- హెూం, విద్యా, మున్సిపల్ శాఖలపై పట్టు సాధించే దిశలో రేవంత్..
- విద్యా శాఖపై తొలిసారిగా లోతుగా రివ్యూ.. అధికారులకు పలు కీలక సూచనలు..

(దండుగుల శ్రీనివాస్)

మరో మంత్రివర్గ విస్తరణపై ఆశలు వదులుకున్నారు. అది ఉండే పరిస్థితులు కూడా కనిపించడం లేదు. మూడు బెర్తులు ఖాళీగానే ఉన్నాయి. అవి భర్తీ చేస్తామని చెబుతున్నారు. కానీ ఇప్పట్లో అది జరగదు. మరి ఎప్పట్లోగా జరుగుతుంది...? ఆ ఒక్కటి అడక్కు..! అంతే. కీలకమైన మూడు పోర్ట్‌ఫోలియోలు సీఎం రేవంత్ రెడ్డి చేతుల్లోనే ఉన్నాయి. హెూం శాఖతో పాటు విద్యా, మున్సిపల్ శాఖలు తన వద్దే ఉంచుకున్నాడు సీఎం. తాలు, మామూలు శాఖలన్నీ మొన్న కొత్త మంత్రులకు కేటాయించేశాడు. తన వద్ద ఉన్న ఈ మూడు శాఖలపై పట్టు కోసం సీఎం ప్రయత్నాలు మొదలుపెట్టాడు. ప్రభుత్వ సలహాదారుగా ఉన్న సీఎం సన్నిహితుడు వేం నరేందర్‌రెడ్డి ఓ రకంగా ఈ హెూం శాఖను అనధికారికంగా చూసుకుంటున్నట్టున్నారు. సీఎంకు కూడా దీనిపై పట్టు కుదురుతున్నది. ఇక విద్యా శాఖ సీఎం వద్ద ఉండటంపై చాలా విమర్శలొస్తున్నాయి. ఆయన బిజీ బిజీగా ఉండి దీన్ని నిర్లక్ష్యం చేస్తున్నాడని, ఆయనతో ఈ శాఖ మెయింటేన్ చేయడం కాదనే విమర్శలు బాహాటంగానే ఉన్నాయి. విద్యాశాఖ విషయంలో గత సర్కార్ ఫెయిలయ్యింది. పలు ఆరోపణలు ఎదుర్కొన్నది. సరిగ్గా నిర్వహించలేక పోయింది. కేసీఆర్ సర్కార్ ఓటమిలో అది కూడా ఓ ప్రధాన భూమిక పోషించింది.అందుకే రేవంత్ దీన్ని ఎవరికీ కేటాయించలేదు. తన వద్దే ఉంచుకున్నాడు. దీనిపై తొలిసారిగా శుక్రవారం సమీక్ష నిర్వహించాడు. అధికారులకు పలు కీలక సూచనలు చేశాడు.

## ఆర్థిక పరిస్థితి ఏం బాగలేదు...

# అయినా రైతుభరోసా ఆగదు... ఆగదు..!



- రైతుబంధు పేరు చెప్పి మిగిలిన పథకాలకు కేసీఆర్ ఎగనామం..
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

వాస్తవం - ఖమ్మం ప్రతినిధి:

ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. శుక్రవారం ఖమ్మం రఘునాథపాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. ఈ నెలాఖరులోగా రైతుల ఖాతాల్లో భరోసా పైసలను వేస్తామన్నాడాయన. దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా రూ. 70 వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తుచేశారు. రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని చెప్పారు. పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని అన్నారు. ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయని పేర్కొన్నారు. రైతుల రుణభారం తగ్గించేందుకు పాత రుణాల మాఫీ పూర్తయ్యిందని మంత్రి తెలిపారు.

రైతు బంధు పేరుతో గతంలో అన్ని పథకాలు ఆపేశారు. కానీ ఇప్పుడు అన్నింటినీ ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ వస్తున్నాం. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లోకి నేరుగా వెళ్లింది రూ.36,000 కోట్లని వెల్లడించారు. విత్తనాల విషయంలో నకిలీ విత్తనాలను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నకిలీ విత్తనాల విషయంలో పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు.

# తేల్చుకుందామా...
# నువ్వు దొంగవో..
# నేను దొంగనో...!



## ఇద్దరి మీదా ఏసీబీ కేసులు.. ఎవరు సచ్చీలురో తేలుద్దాం..!

### లై డిటెక్టర్ పరీక్షకు నేను రెడీ.. సీఎంకు సవాల్ విసిరిన కేటీఆర్

వాస్తవం ప్రతినిధి- హైదరాబాద్:

తేల్చుకుందామా నీ పతాపమో.. నా పతాపమో... అని ఫ్యాక్షనిస్టు సినిమాలో డైలాగు కొట్టాడు ఎక్స్ వేదికగా కేటీఆర్. ఇద్దరిపైనా ఏసీబీ కేసులున్నాయి. నువ్వు దొంగవో.. నేను దొంగనో తేల్చుకుందాం రా..! లై డిటెక్టర్ పరీక్షలకు పోదాం.. దమ్ముందా..! వస్తవా...! రా .. అని తొడలు చరిచి సవాల్ విసిరాడు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్. గతంలో కూడా ఇలాగే సవాల్ విసిరాడు. ఈ తరహా ప్రకటనలతో కేటీఆర్ తను సచ్ఛీలుడినీ కానీ రేవంత్ కక్షసాధింపుతో ఇలాంటి కేసులు పెట్టి ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నాడనే విషయం జనాలకు తెలియాలని భావిస్తున్నట్టున్నాడు. ఆయనింకా ట్విట్టర్‌లో ఏమన్నాడంటే.. ముఖ్యమంత్రి ప్రజల దృ ష్టి మరల్చేందుకు పూటకో వేషం వేస్తు న్నాడు.. రోజుకో కుట్ర చేస్తున్నాడు.. ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం, బ్యాంకు ద్వారా పంపి న 44 కోట్ల రూపాయలు ఇప్పటికీ ఫార్ము లా ఈ సంస్థ అకౌంట్ లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపాడు. చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుం డా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరవడంతోపాటు విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానని మాటిస్తున్నాను. అయితే, పదేళ్ల క్రితం నో టుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరి ధిలో పెండింగ్‌లో ఉంది. ఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో ల్కెవ్ టెలివిజన్ సాక్షిగా ల్కె డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్మూ, ధ్కెర్యం ఈ పిరికి ముఖ్యమంత్రికి ఉన్నదా? అని ప్రశ్నించారు.